ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 24.02.2025 సమయం 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. నాగర్ కర్నూల్ జిల్లా SLBC సొరంగంలో చిక్కుకుపోయిన కార్మికులను సురక్షితంగా బయటికి తీసుకురావడానకి కృషి చేస్తున్నట్లు రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెప్పారు.  కొనసాగుతున్న సహాయ రక్షణ పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిశితంగా పర్యవేక్షిస్తున్నారు.
2. వచ్చే నెలలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ శాసనమండలికి ఎన్నికలు నిర్వహించడానికి భారత ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను విడుదల చేసింది.
3. ప్రముఖ ప్రపంచ జీవ శాస్త్ర సదస్సు బయో ఆసియా – 2025 రేపు హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో ప్రారంభం అవుతుంది.
4. దేశ శ్రామిక శక్తి, విధానాలను ఆధునీకరించడానికి చేస్తున్న ప్రయత్నాలకు కార్మిక సంస్కరణలు పునాది వంటివని కేంద్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి డా. మన్సుఖ్ మాండవీయ అన్నారు.

------------------------------

**SLBC**

నాగర్‌కర్నూల్ జిల్లా శ్రీశైలం ఎడమ కాల్వ ఎస్ఎల్‌బిసి సొరంగంలో చిక్కుకున్న ఎనిమిది మంది కార్మికులను సురక్షితంగా రక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని

విధాలా కృషి చేస్తోందని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. ఈ  రోజు కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డితో కలిసి ఆయన సంఘటన స్థలంలో సహాయక చర్యలను పర్యవేక్షించారు.

**------------బైట్ వెంకట్ రెడ్డి ---------------**

ఈ ఘటనపై విపక్షాలు విమర్శలు చేయడం సరికాదన్నారు. బీఆర్ఎస్ నేత తారక రామారావు సామాజిక మాధ్యమం ఎక్స్ లో ప్రమాద స్థలాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందర్శించలేదని చేసిన విమర్శను వెంకట్ రెడ్డి ఖండించారు.

**PTC/NK**

----------------------------

**ADD SLBC**

ఇదిలా ఉండగా SLBC సొరంగం వద్ద కొనసాగుతున్న సహాయ రక్షణ పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిశితంగా పర్యవేక్షిస్తున్నారు. నిరంతరం మంత్రులు, అధికారులతో సంప్రదింపులు జరుపుతూ పరిస్థితిని తెలుసుకుంటున్నారు. సొరంగంలో చిక్కుకున్న కార్మికులను వీలైనంత త్వరగా రక్షించేందుకు అన్ని విధాలా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. త్వరితగతిన, సమర్థవంతంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ స్పష్టం చేశారు.

**PN**

----------------------

**ELECTIONS**

వచ్చే నెలలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ శాసనమండలికి ఎన్నికలు నిర్వహించడానికి భారత ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఆంధ్రప్రదేశ్‌లో మార్చి 29తో యనమల రామకృష్ణుడు, జంగా కృష్ణమూర్తి, పి.అశోక్‌బాబు, తిరుమల్‌నాయుడు, దువ్వారపు రామారావుల ఎమ్మెల్సీ పదవీకాలం ముగియనుండగా, తెలంగాణలో మాజీ మంత్రి మహమూద్ అలీ, సత్యవతి రాథోడ్, శేరి సుభాస్ రెడ్డి, ఎగ్గే మల్లేశం, ఎంఐఎంకు చెందిన మీర్జా రియాజ్ ఉల్ హసన్ ఎఫెన్ డీ పదవీ కాలం ముగియనుంది. వీరి స్థానాల్లో ఎమ్మెల్సీల ఎన్నికకు మార్చి 3 న నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు ఎన్నికల సంఘం ఒక ప్రకటన విడుదల చేసింది. మార్చి 10 నుండి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమవుతుంది. మార్చి 20 న పోలింగ్ జరుగుతుంది.

**PN**

---------------------------

**CM**

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిర్వీర్యం చేసేందుకు బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు కుట్ర పన్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీని ప్రజలు తిరస్కరించినందున మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ఫామ్‌హౌస్‌లో కూర్చుని కుట్ర రాజకీయాలు చేస్తున్నారన్నారు. నిజామాబాద్ జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఈ రోజు ముఖ్యమంత్రి పాల్గొని ప్రసంగించారు. పట్టభద్రులు తెలంగాణ ఉద్యమాన్ని ముందుండి నడిపించారని ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ 10 ఏళ్ల పాలనలో నిరుద్యోగ సమస్యతో అనేక మంది యువకులు, మహిళలు ఆత్మహత్యలు చేసుకున్నారని

ఆరోపించారు. బీఆర్ఎస్  పాలనలో నోటిఫికేషన్‌లు వెలువడిన తర్వాత పాలకులు కోచింగ్ సెంటర్లతో కుమ్మక్కయ్యి పరీక్షలను నిలిపివేయాలని కోర్టులను ఆశ్రయించారని రేవంత్ రెడ్డి ఆరోపించారు.

**PTC/KR**

-------------------------

**PREZ-PEACEKEEPER**

ఈరోజు న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముని గ్లోబల్ సౌత్ మహిళ శాంతి పరిరక్షకుల మహా సభ ప్రతినిధులు కలుసుకున్నారు. వారిని ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగిస్తూ, శాంతి పరిరక్షణ మిషన్‌లో మహిళలలు ఉండడం వల్ల మరింత వైవిధ్యంగా అందరినీ కలుపుకొని పోతారని అన్నారు.  మహిళా శాంతి పరిరక్షకులు తరచుగా స్థానికులకు ఎక్కువ చేరువ కాగలుగుతారని మహిళలు పిల్లలకు ఆదర్శ ప్రియులుగా ఉండగలరని రాష్ట్రపతి అన్నారు. హింసను తగ్గించడంలో, దీర్ఘకాలిక శాంతి ఒప్పందాలను సాధించడంలో, ఎక్కువ శాతం మహిళా సిబ్బంది గల శాంతి పరిరక్షక మిషన్లు మరింత శక్తివంతంగా ఉంటాయని రాష్ట్రపతి పేర్కొన్నారు. అందువల్ల ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షక మిషన్లలో ఎక్కువ మంది మహిళలను చేర్చుకోవడం చాలా అవసరమని ద్రౌపది ముర్ము అన్నారు.

**NSD**

----------------------

**INAUGUARATION**

అమెరికాలో అతి పెద్ద బయో టెక్నాలజీ కంపెనీ అయిన ఆమ్జెన్ హైదరాబాద్‌లో తన కార్యకలాపాలను ఈ రోజు ప్రారంభించింది. హైటెక్ సిటీ సమీపంలో ని అమ్జెన్ కార్యాలయ ప్రాంగణంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి,  ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి  డి. శ్రీధర్ బాబు అమ్జెన్ ఇన్నోవేషన్ సైట్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అమ్జెన్ చైర్మన్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాబర్ట్ ఎ. బ్రాడ్‌వే, అమెరికా కాన్సుల్ జనరల్ జెన్నిఫర్ లార్సెన్, ఆ సంస్థ ఇండియా ప్రతినిధి సోమ్ చటోపాధ్యాయ,  సంస్థ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ నవీన్ గుల్లపల్లి ఈ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. సంస్థ కార్యకలాపాల విస్తరణలో భాగంగా రాష్ట్రంలో ఆమ్జెన్ సంస్థ దాదాపు 1600 కోట్ల రూపాయల పెట్టుబడి పెడుతుంది. రానున్న కాలంలో మరిన్ని పెట్టుబడులకు ప్రణాళిక రచిస్తుంది. బయో ఫార్మా రంగంలో మరిన్ని ఉద్యోగ అవకాశాలను ఈ సంస్థ కల్పించనుంది.

**PTC/HYD**

------------------------

**ECI**

భారత ఎన్నికల సంఘం అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ముఖ్య ఎన్నికల అధికారులతో వచ్చే నెల 4, 5 తేదీల్లో న్యూఢిల్లీలోని ఇండియా ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డెమోక్రసీ అండ్ ఎలక్షన్ మేనేజ్‌మెంట్ సెంటర్ లో రెండు రోజుల సమావేశాన్ని నిర్వహించనుంది. భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ గా జ్ఞానేష్ కుమార్ బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటి సారిగా సదస్సు జరగనుంది. రెండు రోజుల పాటు జరిగే సదస్సులో రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ఎన్నికల

అధికారులు పరస్పరం తమ అనుభవాలను పంచుకుంటారు. ఈ సమావేశంలో సమాచార సాంకేతిక పరిజ్ఞానం, సమర్థవంతమైన కమ్యూనికేషన్, సామాజిక మాధ్యమ అందుబాటు పెంపొందించడం, ఎన్నికల ప్రక్రియలలో వివిధ రకాల కార్యకర్తల చట్టబద్ధమైన పాత్రతో సహా ఆధునిక ఎన్నికల నిర్వహణలోని కీలక రంగాలపై చర్చించనున్నారు.

**NSD**

----------------------------

**రాజన్న సిరిసిల్ల జిల్లా**

కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల, ఉపాధ్యాయుల శాసన మండలి ఎన్నికల పోలింగ్ గురువారం జరగనున్న సందర్భంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కునేందుకు వీలుగా ప్రైవేట్ సంస్థలలో పని చేస్తున్న వారికి సంబంధిత యాజమాన్యాలు వెసులుబాటు కల్పించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఒక ప్రకటనలో కోరారు.

**PTC**

----------------------

**DRDO**

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా, డాక్టర్ కలాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ యూత్ ఎక్స్ లెన్స్ సహకారంతో DRDO ఈ నెల 28 నుంచి హైదరాబాద్‌లోని గచ్చిబౌలో మూడు రోజుల పాటు ఎగ్జిబిషన్‌ను నిర్వహిస్తుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో మీడియా

సమావేశంలో డిఆర్‌డిఓ డైరెక్టర్ జనరల్ యు.రాజారావు మాట్లాడుతూ, యువతకు అవకాశాలను కల్పించేందుకు డిఫెన్స్ సంస్థలు, ఇతర సంస్థలు కలిసి ఈ ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

**---------------బైట్ రాజు ----------**

మూడు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో 200 సంస్థలు పాల్గొంటున్నాయి.

**MSL**

-------------------------

**BIOASIA**

జీవశాస్త్రంలో సరికొత్త ఆలోచనలు, తాజా ఆవిష్కరణలకు సంబంధించిన ప్రముఖ ప్రపంచం సదస్సు బయో ఆసియా – 2025 రేపు హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో ప్రారంభం అవుతుంది. 'మార్పు సాధిద్దాం.. ఆరోగ్య సంరక్షణలో హద్దులు చెరిపేద్దాం' ఇతివృత్తంతో ఈ సదస్సును రెండు రోజుల పాటు నిర్వహిస్తున్నారు. ఈ సదస్సులో AI ఆధారిత ఆరోగ్య సంరక్షణ, లైఫ్ సైన్సెస్‌లో ఆవిష్కరణలు, ఆరోగ్యం, ఔషధ రంగాల్లో పురోగతులపై ప్రధాన దృష్టి సారిస్తారు. బయో ఆసియా సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పియూష గోయల్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, ఆస్ట్రేలియాలోని క్వీన్స్ లాండ్ గవర్నర్ డాక్టర్ జీనెట్ యంగ్ పాల్గొంటారు.

**PN**

----------------------------

**నిర్మల్ జిల్లా**

ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు పటిష్టంగా ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. ఈ రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల తో కలిసి, రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల నిర్వహణపై ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈనెల 27వ తేదీన ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ కొనసాగుతుందన్నారు. ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి జిల్లాలో మొత్తం 46 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు.

**పిటిసి, నిర్మల్**

------------------------------

**LABOUR REFORM**

దేశ శ్రామిక శక్తి, విధానాలను ఆధునీకరించడానికి చేస్తున్న ప్రయత్నాలకు కార్మిక సంస్కరణలు పునాది వంటివని కేంద్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి, డా. మన్సుఖ్ మాండవ్య అన్నారు. న్యూఢిల్లీలో సామాజిక న్యాయంపై తొలిసారిగా ప్రాంతీయ చర్చా సమావేశాన్ని ప్రారంభించి మంత్రి మాట్లాడుతూ... ఈ విషయం చెప్పారు.

**NSD**

--------------------

**VEMULAWADA**

మహా శివరాత్రి వేడుకలకు సిరిసిల్ల జిల్లా సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. మూడు రోజుల వార్షికోత్సవం రేపటి నుండి ప్రారంభమవుతుంది. ఈ ఉత్సవాల్లో

పాల్గొనేందుకు భక్తులు పుణ్యక్షేత్రానికి చేరుకుంటున్నారు. ఆలయ అధికారులు, జిల్లా యంత్రాంగం మహా శివరాత్రి పండుగ కోసం విస్తృత ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణలోని వివిధ ప్రాంతాల నుండి ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాల నుండి నాలుగు లక్షల మందికి పైగా భక్తులు పుణ్యక్షేత్రానికి వస్తారని భావిస్తున్నారు.

**PTC/RS**

--------------------

**కామారెడ్డి**

SLBCలో చిక్కుకున్న ఉద్యోగుల గురించి పట్టించుకోకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి MLC ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం సిగ్గుచేటు అని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే.అరుణ విమర్శించారు. ఈ మేరకు ఉమ్మడి కరీంనగర్, అదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల స్థానం బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి తరపున కామారెడ్డిలో నిర్వహించిన ఎన్నికల సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ది అనుభవం లేని పాలన అని, మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని పేర్కొన్నారు.

**PTC**

--------------------------